ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 12-10- 2026 | సంపుటి: 17, సంచిక: 191, నిజామాబాద్, పేజీలు: 8, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ



- గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీల కసరత్తు
- అభ్యర్థుల ఎంపికపై బీఆర్ఎస్, బీజేపీల్లో తర్జనభర్జన
- సామాజిక సమీకరణాలు.. ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి
- నిరుద్యోగం, ఉద్యోగాల భర్తీ, విద్యారంగ సమస్యలే కీలకం
- పట్టభద్రుల మద్దతు కోసం పార్టీల పోటాపోటీ
- రాజకీయ పార్టీల బలాబలాలకు పరీక్షగా ఎన్నికలు

రెండు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన..

బీఆర్ఎస్, బీజేపీ వ్యూహాలపై ఉత్కంఠ

హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రజా కలం ప్రతినిధి)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమరం ఇప్పుడే వేడెక్కుతోంది. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న రెండు పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలను అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్, వరంగల్--ఖమ్మం--నల్గొండ స్థానాలకు కాంగ్రెస్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా.. బీఆర్ఎస్, బీజేపీల వ్యూహాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు, పట్టభద్రుల ఓటరు నమోదు, యువత సమస్యలపై పార్టీల వైఖరి ఈ ఎన్నికల్లో కీలకం కానున్నాయి. రాష్ట్రంలో తమ బలాన్ని నిరూపించుకోవడంతోపాటు ప్రత్యర్థులపై పైచేయి సాధించేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి.

ముందస్తు ప్రకటనతో కాంగ్రెస్ దూకుడు

రెండు స్థానాల్లోనూ ముందుగానే అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్ ఎన్నికల కసరత్తును ప్రారంభించింది. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ స్థానం నుంచి సామ రామ్మోహన్‌రెడ్డి, వరంగల్--ఖమ్మం--నల్గొండ స్థానం నుంచి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని బరిలోకి దింపాలని నిర్ణయించింది. సామ రామ్మోహన్‌రెడ్డి గతంలో టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కమిటీ చైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేశారు. సర్వోత్తమ్‌రెడ్డి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కుమారుడు. అధికారంలో ఉన్న పార్టీగా ప్రభుత్వ పనితీరును పట్టభద్రులకు వివరించడంతోపాటు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో చేపట్టిన చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ భావిస్తోంది. అభ్యర్థుల ప్రకటనతో ప్రచారానికి ముందస్తు సన్నద్ధతకు అవకాశం లభించినప్పటికీ.. పట్టభద్రుల నుంచి ఎంతమేర మద్దతు కూడగడుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

బీఆర్ఎస్ వ్యూహం ఏమిటి?

రెండు స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై బీఆర్ఎస్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ స్థానం నుంచి ప్రస్తుత ఎమ్మెల్సీ సురభి వాణీదేవిని మరోసారి బరిలోకి దింపే అవకాశాలపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై పార్టీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

వరంగల్--ఖమ్మం--నల్గొండ స్థానానికి సంబంధించి గత ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న చేతిలో ఓటమి పాలైన ఏనుగుల రాకేశ్‌రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. గత ఎన్నికల అనుభవం, పట్టభద్రులతో సంబంధాలు, క్షేత్రస్థాయిలో పార్టీకి ఉన్న బలం వంటి అంశాలను బీఆర్ఎస్ పరిగణనలోకి తీసుకునే అవకాశముంది. అభ్యర్థుల ఎంపికతోపాటు కేడర్‌ను సమన్వయం చేసుకుని ఎన్నికల బరిలోకి దిగడం ఆ పార్టీకి కీలకం కానుంది.

బీజేపీ బలం ఎంత?

రెండు నియోజకవర్గాల్లోనూ గట్టి పోటీ ఇవ్వాలని బీజేపీ భావిస్తోంది. మహబూబ్‌నగర్--రంగారెడ్డి-హైదరాబాద్ స్థానం కోసం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు, ఎన్‌వీ సుభాష్, గంగాపురం వెంకట్‌రెడ్డి తదితరుల పేర్లు చర్చకు వచ్చినట్లు సమాచారం. అయితే అభ్యర్థుల ఎంపికపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఉద్యోగ నియామకాలు, నిరుద్యోగ సమస్యలు, విద్యారంగ అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయడం ద్వారా పట్టభద్రుల మద్దతు పొందాలని బీజేపీ యోచిస్తున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయంగా నిలవాలన్న లక్ష్యంతో వ్యూహాలు రచిస్తే పోటీ మరింత రసవత్తరంగా మారే అవకాశ ముంది.

సామాజిక సమీకరణాలపై లెక్కలు

కాంగ్రెస్ రెండు స్థానాల్లోనూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. బీసీ వర్గాల మద్దతు కోసం పార్టీలు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది. అయితే సామాజిక నేపథ్యమే విజయావకాశాలను నిర్ణయించే పరిస్థితి ఉండకపోవచ్చు. అభ్యర్థుల వ్యక్తిగత పరిచయాలు, గత పనితీరు, పట్టభద్రుల సమస్యలపై స్పందన, ప్రచార సరళి కూడా ఫలితాలపై ప్రభావం చూపనున్నాయి.

తరువాయి 2వ పేజీలో...

గోవా డ్రగ్స్‌కు అడ్డా

- రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



పనాజీ : గోవాలో డ్రగ్స్ సమస్య, యువత భవిష్యత్తు, భూముల పరిరక్షణ అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గోవా ప్రజల పట్ల బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని విమర్శించిన ఆయన.. రాష్ట్ర భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. గోవా Drug Traffickingకు కేంద్రంగా మారిందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమ య్యాయి.

గోవా యువత భవిష్యత్తుపై ఆందోళన


గోవాలో యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడి యువత తీవ్ర నిరాశ, అసంతృప్తితో ఉందని, కొందరు మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారని ఆరోపించారు. యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన వ్యాఖ్యల సారాంశం.

తరువాయి 2వ పేజీలో...

టికెట్ కొన్న మోదీ.. రైలెక్కిన సీఎం

మోదీతో కలిసి మెట్రో ఎక్కిన సీఎం విజయ్..

చెన్నైలో ఆసక్తికర సీన్!



చెన్నై: తమిళనాడు రాజధాని చెన్నైలో మెట్రో రైలు నెట్‌వర్క్ మరింత విస్తరించింది. చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశలో భాగంగా పూనమల్లి--వడపళని మార్గాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో నిర్మించిన Chennai Metro Phase 2 మార్గంలో కొత్త సేవలకు శ్రీకారం చుట్టారు. అనంతరం తమిళనాడు ముఖ్యమంత్రి స్టా. జోసెఫ్ విజయ్‌తో కలిసి ప్రధాని మెట్రో రైలులో ప్రయాణించారు.

ఒకే రైలులో ప్రధాని, సీఎం

కొత్త మెట్రో సేవలను ప్రధాని మోదీ, సీఎం విజయ్ సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం అనంతరం ఇద్దరూ కొత్త మార్గంలో మెట్రో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా మోదీ టికెట్ కౌంటర్ వద్ద టికెట్ కొనుగోలు చేయడంతో పాటు అక్కడి ఉద్యోగితో కొద్దిసేపు మాట్లాడారు.

రూ.4,900 కోట్లతో కొత్త మార్గం

చెన్నై మెట్రో రెండో దశలోని Corridor 4 పరిధిలో ఈ మార్గం భాగంగా ఉంది. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రయాణికులకు మరిన్ని రవాణా ఎంపికలు అందించడం మెట్రో విస్తరణలో కీలక అంశాలు. కొత్త సేవలతో ఈ ప్రాంతాల మధ్య ప్రయాణం మరింత సౌకర్యవంతం అవుతుందనే అంచనాలు ఉన్నాయి. Chennai Metro Latest News, Poonamallee to Vadapalani Metro, Chennai Metro Phase 2, Metro Rail Project Tamil Nadu అంశాలు ఈ ప్రారంభోత్సవంతో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొత్త మార్గంలో సేవలు ప్రారంభం కావడంతో ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలు, రూట్ కనెక్టివిటీపై ఆసక్తి నెలకొంది. ఈ విస్తరణ చెన్నై నగర రవాణా వ్యవస్థలో మరో కీలక అడుగుగా నిలవనుంది.

ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక..

అధిష్ఠానానిదే ఫైనల్

నాలుగైదు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన: టీ బీజేపీ చీఫ్



హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రజా కలం ప్రతినిధి)

గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నాలుగైదు రోజుల్లో అభ్యర్థులను ప్రకటిస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే తమ పార్టీ నేతలు ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియపై పూర్తి ఫోకస్ పెట్టారని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయాలా? వద్దా? అనేది పార్టీ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉంటామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆశావహుల పేర్లు ఇప్పటికే అధిష్ఠానానికి పంపించామని వివరించారు.

తరువాయి 2వ పేజీలో...



పట్టభద్రుల పోరు.. పార్టీలకు ప్రతిష్మాత్మకం!

మొదటి పేజీ తరువాయి...

ఇతర పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించిన తర్వాత సామాజిక సమీకరణాలపై స్పష్టత వచ్చే అవకాశముంది. నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు ప్రచార బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. స్థానిక నాయకత్వం ఎంత సమర్థంగా పనిచేస్తుందన్నది కూడా పార్టీల విజయావకాశాలను ప్రభావితం చేయనుంది.

ఓటరు నమోదే తొలి అస్త్రం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కొత్తగా ఓటరు జాబితాలను రూపొందించే ప్రక్రియ కీలక దశకు చేరుతోంది. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబరు 6 వరకు ఫారం--18 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. నవంబరు 25న ముసాయిదా జాబితా, డిసెంబరు 30న తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు. ఎన్నికలు 2027 మార్చిలో జరగనున్నాయి.

గతంలో ఓటర్ల జాబితాలో పేరున్న పట్టభద్రులు సైతం కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదయ్యేలా చూడటంపై పార్టీలు దృష్టి సారిస్తున్నాయి. తమ మద్దతుదారుల పేర్లు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టడం, ఓటరు నమోదుపై అవగాహన కల్పించడం ద్వారా ఎన్నికల తొలి దశలోనే పైచేయి సాధించాలని భావిస్తున్నాయి.ఓటరు నమోదులో వెనుకబడితే ఎన్నికల సమయంలో తమకు ఉన్న మద్దతు ఓట్లుగా మారకపోవచ్చన్న అంచనాతో పార్టీలు అప్రమత్తమవుతున్నాయి. అభ్యర్థుల ప్రచారంతోపాటు నమోదు ప్రక్రియపైనా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాయి.

ఉద్యోగాలు.. ఉపాధి.. విద్యే ఎజెండా

పట్టభద్రుల ఎన్నికల్లో నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు, విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు ప్రధాన చర్చనీయాంశాలుగా మారనున్నాయి. ఎన్నికల హామీలు ఎంతవరకు అమలయ్యాయి? యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయా? ఉద్యోగ నియామకాల్లో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఏ పార్టీ ఏం చేసింది? అనే అంశాలను పట్టభద్రులు పరిశీలించే అవకాశం ఉంది.

కేవలం రాజకీయ విమర్శలు, ప్రత్యారోపణలతో సరిపెట్టకుండా తమ కార్యాచరణను స్పష్టంగా వెల్లడించాల్సిన అవసరం అభ్యర్థులపై ఉంది. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్నవారు, విద్యావేత్తల సమస్యలపై ఎవరు సమర్థంగా స్పందిస్తారన్నది ఓటర్ల నిర్ణయంలో కీలకంగా మారనుంది.

పార్టీల భవితవ్యానికి పరీక్ష!

ఈ రెండు పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలు రాష్ట్రవ్యాప్త ప్రజాభిప్రాయానికి పూర్తి ప్రాతినిధ్యం వహించకపోయినా.. ప్రధాన రాజకీయ పార్టీలకు కీలక పరీక్షగా నిలవనున్నాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టభద్రుల్లో తమకు ఉన్న మద్దతును అంచనా వేసుకునేందుకు కాంగ్రెస్‌కు అవకాశం లభించనుంది. రాజకీయంగా పుంజుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్‌కు తమ పునరుద్ధరణ వ్యూహాలను పరీక్షించుకునే వేదికగా మారనుంది. మరోవైపు రాష్ట్రంలో తమ ప్రభావాన్ని విస్తరించుకోవాలని భావిస్తున్న బీజేపీకి ఈ ఎన్నికలు కీలకం కానున్నాయి.

అయితే ఈ ఎన్నికల ఫలితాలనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయంగా పరిగణించలేం. పట్టభద్రుల సమస్యలు, అభ్యర్థుల విశ్వసనీయత, పార్టీల ప్రచార వ్యూహాలు, సామాజిక సమీకరణాలు, ఓటరు నమోదు వంటి అనేక అంశాలు ఫలితాలను ప్రభావితం చేయనున్నాయి. మొత్తంగా.. అభ్యర్థుల ప్రకటనతో కాంగ్రెస్ ముందడుగు వేయగా, బీఆర్ఎస్, బీజేపీల అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఓటరు నమోదుతో మొదలై ప్రచారం, వ్యూహ ప్రతివ్యూహాల వరకు సాగే ఈ పోరులో పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక..

అధిష్మానానిదే ఫైనల్

మొదటి పేజీ తరువాయి...

తుది నిర్ణయం అధిష్మానానిదేనని టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు. అంతకుముందు తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ విజయవంతంగా 25 సంవత్సరాల ప్రజా పరిపాలనను పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ భేటీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్‌తోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. తెలంగాణలో రెండు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. అలాగే బీఆర్ఎస్ కూడా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది.

రాజకీయ లబ్ధి కోసం చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ: జగ్గారెడ్డి



సంగారెడ్డి, అక్టోబర్11 (ప్రజా కలం ప్రతినిధి)

ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఓ మతానికి పరిమితం చేయడం కరెక్ట్ కాదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి స్పష్టం చేశారు. చరిత్రని వక్రీకరించి ఛత్రపతి శివాజీని రాజకీయ లబ్ధి కోసం బీజేపీ వాడుకుంటుందంటూ మండిపడ్డారు. ఆదివారం సంగారెడ్డి బైపాస్ రోడ్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహా ఏర్పాటుకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ వద్ద ముస్లిం అధికారులు కూడా పని చేశారని గుర్తు చేశారు. ఆయనకు కులం, మతంతో సంబంధం లేదని అన్నారు. రాజ్యంలోని ప్రజల బాగోగులు, రాజ్య భద్రతే శివాజీకి ముఖ్యమని స్పష్టం చేశారు. ఛత్రపతి గొప్ప వీరుడని.. ఆయన గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా యువతకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు.

శంషాబాద్ నుంచి ఢిల్లీకి కాంగ్రెస్ ప్రతినిధి బృందం

హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీక బయలుదేరారు.

వీరంతా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్ర యం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ నేతల ఢిల్లీ పర్యటన రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

అటుకుల బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లలిత కళా తోరణంలో



అక్టోబర్ 11, 2026న అటుకుల బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, పుష్ప సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.

తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన పుష్ప పండుగ అయిన బతుకమ్మ విశిష్టతను ఈ వేడుకలు చాటిచెప్పాయి. బతుకమ్మ తెలంగాణ సమృద్ధమైన సాంస్కృతిక సంప్రదాయాలకు, మహిళా శక్తికి, ప్రజలకు--ప్రకృతికి మధ్య ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది.

ఈ సందర్భంగా తెలంగాణ సంప్రదాయ కళారూపాలను ప్రతిబింబించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాకారులు ప్రదర్శించిన మనోహరమైన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. నృత్యంలోని హావభావాలు, సొగసైన కదలికలు భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించాయి. అదేవిధంగా సంప్రదాయ డప్పుల ప్రదర్శనలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని, పండుగ శోభను తీసుకొచ్చాయి.

అటుకుల బతుకమ్మ వేడుకలు తెలంగాణకు చెందిన స్థానిక సంప్రదాయాలు, జానపద కళలు, శాస్త్రీయ నృత్యాలు మరియు సాంస్కృతిక గుర్తింపును ప్రోత్సహించేందుకు ఒక వేదికగా నిలిచాయి. ఇటువంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్ర సమృద్ధమైన అమూర్త సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం, ప్రోత్సహించడం, అలాగే తెలంగాణ వైభవమైన పండుగలను పర్యాటకులు, ప్రజలకు పరిచయం చేయడం తెలంగాణ పర్యాటక శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

ఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

ఆదరణ విద్యార్థులకు సరుకులు పంపిణీ

ప్రజాకలం/ హైదరాబాద్, అక్టోబర్ 11: సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తండ్రి స్వర్గీయ మామిడి రామయ్య 16వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మామిడి రామయ్య ఫౌండేషన్(ఎంఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో సరూర్ నగర్ లోని ఆదరణ విద్యార్థుల ఆశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఆశ్రమంలో ఉంటూ, చదువుకుంటున్న నిరుపేద విద్యార్థుల కోసం అవసరమైన నిత్యావసర సరుకులను ఫౌండేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జే. మాధవరావుకు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య



మాట్లాడుతూ... తన తండ్రి స్వర్గీయ మామిడి రామయ్య స్మారకార్థం గత 15 సంవత్సరాలుగా ఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆయన వర్ధంతి రోజు పేదలకు తనవంతు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. సమాజంలో ఎంతోమంది అనాధ పిల్లలు, వృద్దులు దిక్కులేని స్థితిలో జీవశ్చవాలుగా బతుకుతున్నారని, అలాంటి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. పాతికేళ్ళుగా అనాధ పిల్లలను చేరదీసి విద్యావంతులను చేస్తున్న ఆదరణ సంస్థ నిర్వహకులు అభినందనీయులని మామిడి సోమయ్య పేర్కొంటూ, ఈ సందర్భంగా ఆదరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జే. మాధవరావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, ఎల్బీగగర్ నియోజకవర్గం కోశాధికారి నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

గోవా డ్రగ్స్‌కు అడ్డా

మొదటి పేజీ తరువాయి...

గోవా భూములు, సహజ వనరులు, స్థానిక ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉందని కూడా ఆయన పేర్కొన్నారు. Development పేరుతో స్థానికుల హక్కులు దెబ్బతినకూడదనే అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రజల సమస్యలకు ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్‌లో డ్రగ్స్‌పై ఏం జరిగిందంటే?

తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి కాకముందు హైదరాబాద్‌లో మాదకద్రవ్యాలు విస్తృతంగా అందుబాటులో ఉండేవని ఆయన వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ణతీబస్థం జశీత్‌తీశీశ్రీపై కఠిన చర్యలు చేపట్టామని, డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ఉక్కుపాదం మోపామని తెలిపారు. యువతను మత్తుపదార్థాల నుంచి దూరంగా ఉంచడం, అక్రమ సరఫరా వ్యవస్థలను అడ్డుకోవడం, డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై చర్యలు తీసుకోవడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యతలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. అయితే, డ్రగ్స్ నియంత్రణలో సాధించిన ఫలితాలను అంచనా వేయాలంటే అధికారిక కేసుల గణాంకాలు, స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల వివరాలు, ఇతర సంబంధిత డేటాను పరిశీలించాల్సి ఉంటుంది.

గోవా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ వస్తున్నాయా?

హైదరాబాద్‌లో దొరుకుతున్న డ్రగ్స్ గోవా నుంచి వస్తున్నాయంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ అంశంలో ప్రత్యేకంగా నిలిచాయి. ఈ ఆరోపణ నిజానిజాలను నిర్ధారించడానికి సంబంధిత పోలీసు శాఖలు, ఛీుతీఖీశీఅఎం జశీత్‌తీశీశ్రీ అధికారులు వెల్లడించిన వివరాలు కీలకం. నిర్దిష్ట సరఫరా మార్గాలు, నిందితులు లేదా కేసులకు సంబంధించిన అధికారిక ఆధారాలు లేకుండా మొత్తం సరఫరా గోవా నుంచే జరుగుతోందని నిర్ధారించలేం. దేశంలోని వివిధ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా యువతకు, ప్రజారోగ్యానికి సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రాల మధ్య సమన్వయం, Intelligence Sharing, ప్రత్యేక తనిఖీలు, సరఫరా వ్యవస్థలపై నిఘా వంటి చర్యలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి.

బీజేపీపై రాజకీయ విమర్శలు

గోవా ప్రజల పట్ల బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. స్థానిక ప్రజల భూములు, హక్కులు, యువత భవిష్యత్తు వంటి అంశాలపై ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు గోవాలోని రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలపై మరోసారి చర్చకు దారితీశాయి. మొత్తంగా, గోవాలో డ్రగ్స్ సమస్యను ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగానూ, ప్రజారోగ్య పరంగానూ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయడం, యువతలో అవగాహన పెంచడం, బాధితులకు చికిత్స మరియు పునరావాస సదుపాయాలు అందించడం కీలకమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

బడంగ్‌పేట్‌లో అభివృద్ధికి మరో ముందడుగు

- క్రీడా మైదానంతో పాటు మల్లన్న మోటార్స్‌ను ప్రారంభించిన
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, అక్టోబర్ 11, (ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బడంగ్‌పేట్‌లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గురువారం బడంగ్‌పేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని మల్లన్న మోటార్స్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ క్రీడా మైదానం ప్రారంభంతో యువతకు క్రీడల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు గొప్ప అవకాశం కల్పించినట్లయిందని పేర్కొన్నారు. ఈ మైదానం యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టుస్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. నేటి యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మల్లన్న మోటార్స్ ప్రారంభంతో స్థానిక ప్రజలకు వాహనాలకు సంబంధించిన అన్ని సేవలు మరింత చేరువయ్యే అవకాశం ఉందన్నారు. స్థానికంగా వ్యాపార రంగం అభివృద్ధి చెందడం, కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడటం ప్రాంతీయ ఆర్థిక పురోగతికి ఎంతో దోహదపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.బడంగ్‌పేట్ ప్రాంతంలో ప్రజలకు ఉపయోగపడే సదుపాయాలు అందుబాటులోకి రావడం, యువతకు క్రీడా అవకాశాలు కల్పించడం, స్థానిక వ్యాపారాల అభివృద్ధికి ప్రోత్సాహం లభించడం వంటి అంశాలు ప్రాంత పురోగతికి కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, వ్యాపారవేత్తలు, యువత, పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.



అక్కా.. ఎట్లున్నారమ్మా

- పత్తి చేను వద్ద కూలీలతో
మంత్రి పొంగులేటి ఆత్మీయ పలకరింపు.

పాలేరు అక్టోబర్ 11(ప్రజా కలం న్యూస్)

చేనులో పత్తి ఏరుతున్న వ్యవసాయ కూలీలను చూసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన వాహనాన్ని ఆపారు. కారు దిగి వారి వద్దకు వెళ్లి.. 'ఏం అక్కా.. ఎట్లున్నరు తల్లి.. పనులు ఎట్లా సాగుతున్నాయి.. పత్తి దిగుబడి బాగుందా?' అంటూ ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలు తెలుసుకుని, ఆర్థిక సాయం అందజేశారు. దసరా పండుగకు కొత్త బట్టలు కొనుక్కోవాలని సూచించారు.

ఆదివారం కూసుమంచిలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ముగించుకుని తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు వెళ్తున్న సమయంలో చేగొమ్మ వద్ద ఈ ఆత్మీయ దృశ్యం ఆవిష్కృతమైంది. రోడ్డు పక్కనే ఉన్న పత్తి చేనులో కూలీలు పనిచేస్తుండటాన్ని గమనించిన మంత్రి.. వెంటనే వాహనాన్ని నిలిపి వారి వద్దకు వెళ్లారు. తమ అభిమాన నాయకుడు 'శీనన్న'ను చూసిన కూలీలు సంతోషంతో రోడ్డు మీదకు వచ్చారు. మంత్రి వారితో కరచాలనం చేస్తూ పలకరించి, కాసేపు ముచ్చటించారు. తమను ఆప్యాయంగా పలకరించి ఆర్థిక సాయం అందించిన మంత్రికి మహిళా కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. అధికారిక కార్యక్రమాల మధ్య సామాన్యులతో మమేకమై, వారి కష్టసుఖాలను తెలుసుకున్న మంత్రి ఆప్యాయత అక్కడి వారిని ఆకట్టుకుంది.



రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



బీబీనగర్, అక్టోబరు 11 (ప్రజాకలం): బీబీనగర్ రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసుల వివరాల ప్రకారం.. స్టేషన్‌లోని ద్విచక్ర వాహనాల పార్కింగ్ ప్రాంతంలో పనిచేస్తున్న వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు.మృతుడి వయస్సు సుమారు 60 నుంచి 70 ఏళ్ల మధ్య ఉంటుందని, ఎరుపు రంగు చొక్కా, నల్లని నిక్కరు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలిసినవారు బీబీనగర్ పోలీసులను సంప్రదించాలని సీఐ కోరారు.

బాధిత గొర్రెల కాపరికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 11 (ప్రజా కలం)

మండలంలోని జూలూరు గ్రామ పరిధిలోని అలీనగర్ కు చెందిన బాలమోని కిష్టయ్య యాదవ్‌కు చెందిన సుమారు 350 గొర్రెలు రైలు పట్టాలపై మృతి చెందిన ఘటనపై మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్పందించారు. బాధిత



కుటుంబాన్ని ఆదుకునేందుకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్,నాయకులు సిలువేరు బాల నర్సింహా, యాకరి నర్సింగ్ రావు, గుండు మధు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులను అభినందించిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) రోడామేస్త్రి నగర్ 279 డివిజన్ అధ్యక్షుడు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ నియమించారు. ఈకార్యక్రమానికి.



మాజీ కార్పొరేటర్ మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి డివిజన్ ఇంచార్జ్ చక్రధర్, ఓబీసీ మోర్చా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ యాదవ్, నారాయణపేట ఇన్చార్జ్ భానుచందర్ వర్మ. కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శ గడ్డం రామ్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి బిజెపి లేబర్ సెల్ కో కన్వీనర్ టి.రాము, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బిజెపి సీనియర్ నాయకులు పాల్గొని కమిటీకి అభినందనలు తెలిపారు.



ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీలో ఇటీవల జరిగిన కార్మిక సంఘాల ఎన్నికల్లో జీడిమెట్ల డిపో నుంచి బరిలోకి దిగిన ఎంప్లాయిస్ యూనియన్ – ఈఎంయూ – ఎన్ఎంయూ కూటమి ప్రత్యర్థి కూటమి అయినా ఈడబ్ల్యూయూ – టిడబ్ల్యూయూ – ఐఎన్టియుసి కూటమిపై 68 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా జలిగం రాకేష్ అధ్యక్షులుగా గెలిచారు. ఈసందర్భంగా ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జీడిమెట్ల డిపోకు చెందిన ఎంప్లాయిస్ యూనియన్ – ఈఎంయూ – ఎన్ఎంయూ కూటమి సభ్యులు గౌరవాధ్యక్షులు జలిగం రాకేష్ అధ్యర్యంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ....

కార్మిక సంఘాల ఎన్నికలలో గెలుపు కార్మికుల సంక్షేమం పట్ల నూతన కమిటీ సభ్యులపై మరింత బాధ్యతను పెంచుతుందని, కార్మిక సంక్షేమం విషయంలో నూతన కమిటీకి నావంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన జలిగం రాకేష్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.

ఈకార్యక్రమంలో డిపో సెక్రెటరీ కోలా రాజేష్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రాపోలు, బాబు, అధ్యక్షులు జ్ఞానేశ్వర్, జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సభ్యులు పాషా, అంకం రావు, బిఎల్.నారాయణ, మహిళా నాయకురాలు క్రిష్ణా భాయ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

ఓటర్ల జాబితాలో అక్రమాలను సరిదిద్దాలని బ్రాహ్మణపల్లి చౌరస్తాలో సీపీఎం నిరసన



బీబీనగర్, అక్టోబర్ 11 (ప్రజాకలం): ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, కేరళ మాజీ ముఖ్యమంత్రులు పినరయి విజయన్, మాణిక్ సర్కార్‌తో పాటు ఇతర వామ పక్ష నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసి స్తూ సిపిఎం ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా సీపీఎం బీబీనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లా డుతూ.. ఓట్ చోర్ కు పాల్పడుతున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో సిజెపి, విద్యార్థి, యువజన సంఘాలు, వామపక్ష పార్టీలు, మేధా వులు నిరసనలకు దిగితే వారి డిమాం డ్స్ ను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం అణిచివేతకు పాల్పడడం దుర్మార్గమని మండిపడ్డారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ హిట్లర్ ను తలపించే విధంగా వందలాది రైళ్లను నిలిపివేసి, ఢిల్లీ నగరంలో ఉన్న మెట్రో రైళ్లను ఆపేసి, ఇంటర్నెట్ ను నిలిపివేసి, వేలాదిమంది సాయుధ బలగాలతో ఢిల్లీని దిగ్బంధం చేయడం పిరికిపందల చర్యని అన్నారు. సర్ జరిగిన జరుగుతున్న అవకతవకలను సమీక్షించి నిజమైన ఓటర్లను నమోదు చేసే బాధ్యత తీసుకోకుండా నిర్బంధాలతో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే హిట్లర్ కు పట్టిన గతే మోడీకి పడుతుం దని అన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని ప్రజలు తమ పాలకులను ఎన్నుకునే అత్యంత కీలకమైన రాజ్యాంగ హక్కు అని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా పెద్ద సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నారన్నారు. దేశంలో ఇప్పటికే 13 కోట్ల మందిని, రాష్ట్రంలో 95 లక్షల మందిని ఓటర్ల జాబితా నుండి తీసివేశారన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేసి, ఓటర్ల జాబితా నుంచి తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని, 2023 లో చేసిన ఎన్నికల కమిషన్ నియామక చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్, పట్టణ కార్యదర్శి బండారు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీని వాసు, నాయకులు పంజాల జంగయ్య, ఓవల్ దాస్ కొండల్, పాశం బాలయ్య, లోకదాస్ పవన్, నోముల ఎల్లారెడ్డి, చేట్ట బోయిన కనకయ్య, తోకల రఘుపతి, ఆకునూరి రాజమౌళి, పాండు, నరసింహ, కోటేష్, బాలస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జి.వి.ఆర్ కరాటే అకాడమీలో ఘనంగా కలర్ బెల్ట్ ప్రదానోత్సవం

- 48 మంది విద్యార్థులకు బెల్టులు,సర్టిఫికెట్లు పంపిణీ

- కరాటే సాధనతో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆత్మరక్షణ నైపుణ్యాలు పెంపొందుతాయి.. మహాలక్ష్మి రామన్ గౌడ్



హైద్రాబాద్ అక్టోబర్ 11(ప్రజాకలం న్యూస్)

కరాటే సాధనతో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆత్మరక్షణ నైపుణ్యాలు పెంపొందుతాయని మాజీ కార్పోరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు జి.వి.ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నారాయణగూడలోని అకాడమీ ప్రాంగణంలో ఆదివారం కలర్ బెల్ట్ గ్రేడింగ్,బెల్ట్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 48 మంది విద్యార్థులు పాల్గొనగా, గ్రేడింగ్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా కలర్ బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, నేతాజీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ కోట్ల నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు బెల్టులు,సర్టిఫికెట్లు అందజేశారు. కరాటేలో క్రమం తప్పకుండా సాధన చేస్తూ, పట్టుదలతో శిక్షణ పొందిన విద్యార్థులను వారు అభినందించారు. క్రీడా రంగంలో విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహాలక్ష్మి రామన్ గౌడ్ మాట్లాడుతూ, కరాటే అనేది వయసుతో సంబంధం లేని విద్య అని, చిన్నారుల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల వారు ఈ విద్యను నేర్చుకోవచ్చని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు, యువతీ యువకులకు కరాటే శిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. కరాటే కేవలం ఒక క్రీడ మాత్రమే కాదని,అది శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతోపాటు ఆత్మరక్షణకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించే విద్య అని వివరించారు.

ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ఆమె సూచించారు. యువత శారీరకంగా దృఢంగా, మానసికంగా బలంగా, క్రమశిక్షణతో ఎదిగినప్పుడే దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని అన్నారు.

కరాటే సాధన వల్ల ఆత్మవిశ్వాసం, మనోధైర్యం, ఏకాగ్రత, పట్టుదల, క్రమశిక్షణ వంటి లక్షణాలు అభివృద్ధి చెందుతాయని ఆమె తెలిపారు. ముఖ్యంగా బాలికలు, యువతులు ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులని, వారిని ఆరోగ్యవంతులుగా, బాధ్యతాయుతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.కరాటేలో సాధించిన ప్రతి స్థాయి విద్యార్థుల కృషి, పట్టుదల, నిరంతర సాధనకు నిదర్శనమని కోట్ల నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విజయంతో సంతృప్తి చెందకుండా మరింత కష్టపడి సాధన చేయాలని, ఉన్నత స్థాయి బెల్టులు సాధించడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జి.వి.ఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో కరాటే పట్ల ఆసక్తిని పెంపొందించడం, వారిలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అకాడమీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కరాటేలో బెల్ట్ సాధించడం అనేది కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదని, అది విద్యార్థి సాధనకు, క్రమశిక్షణకు, నిరంతర అభ్యాసానికి ప్రతీక అని వివరించారు.

విద్యార్థులు శిక్షకుల సూచనలను పాటిస్తూ క్రమం తప్పకుండా సాధన చేయాలని, ప్రతి దశలో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. క్రీడల్లో విజయం సాధించాలంటే కృషి, సహనం, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ సభ్యులు కరీం,అమృతరెడ్డి, సుభాష్,ఘన సంతోషినిరెడ్డి, రాజు, మహేందర్, సుధాకర్,అవిజ్ఞ వెంకట్ రెడ్డి, ద్వైతతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు పాల్గొన్న తుంగతుర్తి రవి

మేడిపల్లి అక్టోబర్ 11(ప్రజాకలం న్యూస్)

అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మేడిపల్లిలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి తొలి రోజు పూజా కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమం లో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ బొడ్డు నాయక్, బుచ్చి యాదవ్,కర్రె బలరాం,జయందర్,బర్ల నాగరాజు, సింగం లక్ష్మణ్, బొల్గురి నాగరాజు, తవిటి ప్రశాంత్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



వెంకిర్యాలలో బతుకమ్మ సంబరాల సందడి

జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు..

ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపిన పాల భాస్కర్ గాయపాక

బీబీనగర్, అక్టోబర్ 11 (ప్రజాకలం): మండలంలోని వెంకిర్యాల గ్రామంలో జై



భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల భాస్కర్ గాయపాక మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతిని పూజిస్తూ, ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని చాటే ఈ పండుగ ప్రజల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. గ్రామంలోని అక్కాచెల్లెళ్లతో పాటు తెలంగాణ ఆడపడుచులందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



బండారి లేఔట్ డివిజన్ SC సెల్ నూతన కమిటీ సభ్యులకు అభినందించిన కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బండారి లేఔట్ డివిజన్ రాజ సెల్ నూతన కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు వాసు సమక్షంలో నిర్వహించారు.ఈసందర్భంగా బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, వరగాణి వాసు , సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ చైర్మన్ గుడ్ల అనిల్ కుమార్, వైస్ చైర్మన్లు గుడ్ల ప్రవీణ్ కుమార్, కె. రాజు, రెడ్డిమల రామ, డి.సంధ్యరాణి, ఏ. సాయినాథ్, జనరల్ సెక్రెటరీలు గుడ్ల నాగరాజు, మాదాస్ శివకుమార్, మెడిగడ్డ పులేంద్ర, కంబిలి బండప్ప, చెక్క పవన్ కుమార్, చింత కళ్యాణ్, కె.జీవన్ రాజు, కె. నరసింహారావు, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్: అనంతు విజయ్ కుమార్, డివిజన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, SC సెల్ నాయకులు, పాల్గొన్నారు.



దసరా నవరాత్రులు ప్రారంభోత్సవ వేడుకలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

నిజాంపేట గ్రామం ఆనందమయంలో ఉన్నది అంటే గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అనుగ్రహం ఈ దివ్య దేవాలయాన్ని ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సత్యం స్వామి వేదాధ్వర్యంలో అంగరంగ వైభవపేతంగా మంగళ తోరణాలతో దివ్య మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో అమ్మవారి యొక్క దసరా నవరాత్రి మహోత్సవాలు బాలా త్రిపుర సుందరీదేవి అలంకారంతో బాల పాశుపత చండీ హోమాలతో ప్రారంభమై వేలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. ఈసంవత్సరం దసరా నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఈరోజు అన్నదానం జరిపించిన పుణ్య దంపతులు నరేంద్ర, సుప్రియ మరియు రాఘవేంద్ర రెడ్డి, మేఘన, సరిత రాందేవ్ రెడ్డి, విషిత పుణ్య దంపతులు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవపేతంగా జరిపించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అన్నదార కార్యక్రమం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో భక్తులు వేలాదిగా అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

పట్టభద్రుల ఓటర్ నమోదు వెంటనే చేసుకోవాలి:మద్ద కేశవ్ యాదవ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)పట్టభద్రుల ఓటర్ నమోదు వెంటనే చేసుకోవాలి బిజెపి షాపూర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు, న్యాయవాది, మద్ద కేశవ్ యాదవ్ పిలుపునిచ్చారు. యువత గ్రాడియట్స్ పూర్తి చేసిన వారు ఓటు నమోదు చేసుకొని పట్టభద్రుల ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. ఆదివారం షాపూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు మద్ద కేశవ్ యాదవ్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా పట్టబద్రుల ఓటు హక్కు ఎన్రోల్మెంట్ గురించి గ్రాడ్యుయేట్ మహాశయులకు అవగాహన కల్పిస్తూ ఓటర్ ఎన్రోల్మెంట్ ఫామ్ అందజేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు బండారి తిరుపతి దాసు మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధిక, డివిజన్ ఉపాధ్యక్షులు జాల వెంకటేష్ యాదవ్, సరోజినీదేవి, డివిజన్ జనరల్ సెక్రెటరీ సిద్ధార్థ ముదిరాజ్, సెక్రటరీ స్వాతి, కాశి తదితరులు పాల్గొన్నారు.





రా చెరువు ప్రాంగనంలో అంగరంగ వైభవం గా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు.....

మేడిపల్లి అక్టోబర్ 11(ప్రజాకలం న్యూస్)

బోడుప్పల్ రాచెరువు పరిసర ప్రాంతంలోని సాయి అనుశ్రీ నగర్,మల్లయ్య నగర్,వాసవి నగర్, గాయత్రి,సప్తగిరి హిల్స్,రెడ్డి కాలనీ తదితర కాలనీలోని మహిళలు ఎంతో ఉత్సాహంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవి నవరాత్రులు పురస్కరించుకొని వాసవినగర్. మల్లయ్యనగర్ లలో అమ్మవారికి మండపాల్లో పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులు డా; లక్ష్మివీరమల్లు అన్ని కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.

పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి-ఎస్సై పోచయ్య

ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్11 మెదక్ జిల్లా రేగోడు పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పోచయ్య అన్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దసరా సెలవుల నేపథ్యంలో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చిన్నారులకు మొబైల్ ఫోన్లు ఇచ్చి గుర్తు తెలియని వ్యక్తులతో మోసపోకుండా చూడాలని పిల్లలు చెరువులు బావులు, కాలువల వద్దకు ఒంటరిగా వెళ్లకుండా చూడాలని సెలవులు ఉన్నాయి కదా అని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు గురికాకుండా చూడాలని ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బతుకమ్మ దసరా పండగలను భక్తిశ్రద్ధలతో గ్రామ ఆనవాయితీ ప్రకారంగా జరుపుకోవాలని ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు



సిరికొండ--కోనరావుపేట లింక్ రోడ్డుకు మంజూరు

ఆది శ్రీనన్నప్రకటన.. త్వరలో పనులు ప్రారంభం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజా కలం): సిరికొండ నుంచి



కోనరావుపేట వరకు లింక్ రోడ్డు నిర్మాణానికి మంజూరు లభించింది. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు సిరికొండ నుంచి కోనరావుపేట వరకు, కథలాపూర్ నుంచి కోనరావుపేట వరకు లింక్ రోడ్లు మంజూరు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కోరారు.ఈ సందర్భంగా సభా వేదికపై స్పందించిన ఆది శ్రీనివాస్.. సిరికొండ నుంచి కోనరావుపేట వరకు లింక్ రోడ్డు మంజూరైనట్లు ప్రకటించారు. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే కథలాపూర్ నుంచి కోనరావుపేట వరకు లింక్ రోడ్డు మంజూరుకు కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్ గంగారెడ్డి, ఉపసర్పంచ్ జక్కని పరంధాములు, నాయకులు అనిరెడ్డి ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

దుబాయ్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజాకలం) దుబాయ్ ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుబాయ్‌లోని శబాబ్ అల్ అహ్లీ స్పోర్ట్స్ క్లబ్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డిల బృందం పాల్గొంది. అలాగే కోరుట్లకు చెందిన ఆరిఫ్ మొహినుద్దీన్ తన ఇంజినీర్ల బృందంతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను దుబాయ్‌లో నిర్వహించడంతో తెలంగాణ వాసుల్లో పండుగ సందడి నెలకొంది.



పూలను పూజించి.. ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ



తెలంగాణ ఆడబిడ్డలందరికీ ప్రవాసి మామిడి నరేష్ శుభాకాంక్షలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబర్ 11: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు సమున్నత ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని దుబాయ్‌లో నివసిస్తున్న తెలంగాణ వాసి మామిడి నరేష్ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ హృదయపూర్వక బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయతకు, ఐక్యతకు, సంస్కృతి వైభవానికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పే పండుగల్లో బతుకమ్మకు విశిష్ట స్థానం ఉందన్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ పాటలతో మహిళలు జరుపుకునే ఈ వేడుకలు తెలంగాణ జీవన విధానంలో అంతర్భాగమని కొనియాడారు. ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పడంతో పాటు, కుటుంబాల్లో ఆనందాన్ని, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే గొప్ప పండుగ బతుకమ్మ అని అభివర్ణించారు. ఉపాధి, ఇతర అవసరాల కోసం విదేశాల్లో నివసిస్తున్న ప్రతీకీ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, భావితరాలకు వాటి విశిష్టతను తెలియజేయాలని నరేష్ ఆకాంక్షించారు. ఎక్కడ ఉన్నా మన పండుగలను, మన ఆచారాలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ ఆత్మీయతను చాటుకోవడం గర్వకారణమన్నారు. ఈ బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆయన ప్రార్థించారు.



ఉక్రెయిన్ నుంచి మృతదేహం తరలింపు

- ఖర్చు భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం
- రూ.6 లక్షల ఆర్థిక సహాయం కోరుతూ సీఎంకు లేఖ రాసిన మంత్రి అడ్లూరి
- సహాయం కోసం 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'ని ఆశ్రయించిన మృతుని కుటుంబం




జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజాకలం)

ఉక్రెయిన్‌లో ఉద్యోగం చేస్తున్న జగిత్యాల జిల్లా, జగిత్యాల అర్బన్ మండలం, హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ సెప్టెంబర్ 1న రష్యా రాకెట్ దాడిలో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు రూ.6 లక్షలు చెల్లించాలని ఇండియన్ ఎంబసీ సూచించడంతో, ఆర్థిక సహాయం కోసం మృతుడి భార్య వావిలాల భార్గవి, తల్లి గంగు శుక్రవారం హైదరాబాద్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'ని ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి వారికి అవసరమైన మార్గదర్శనం చేశారు.'సీఎం ప్రవాసీ ప్రజావాణి'ని సందర్శించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహం కోసం కుటుంబ సభ్యులు 39 రోజులుగా ఎదురు చూస్తుండటం పట్ల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) అధికారులతో మాట్లాడి, మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి అధికారికంగా లేఖ రాశారు.అదేవిధంగా, సీఎం ప్రజావాణి నోడల్ అధికారి కె. విద్యాసాగర్ ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్‌తో మాట్లాడి బాధిత కుటుంబానికి సహాయం అందించే అంశంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, హస్నాబాద్ మాజీ సర్పంచ్ బత్తుల గంగాధర్, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ రెడ్డి, వాలంటీర్లు గంగుల మురళీధర్ రెడ్డి, గాజుల సంపత్ కుమార్, మలేసియా ఎన్నారై గాజెంగి రంజిత్, సీఎం ప్రవాసీ ప్రజావాణి లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల నిండుగా పదేండ్ల పండుగ

-శారీరక దృఢత్వంతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు
-బీఆర్ఎస్ నాయకురాలు,బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష



పెద్దపల్లి,అక్టోబర్ 11:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

యువత శారీరక దృఢత్వాన్ని అలవర్చుకుని క్రీడలతో పాటు కెరీర్‌లోనూ ఉన్నత స్థాయికి ఎదగాలని బీఆర్ఎస్ నాయకురాలు,బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష పిలుపునిచ్చారు.జిల్లా ఆవిర్భవించి 10 సంవత్సరాలు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా పెద్దపల్లి ప్రజల గుండెల నిండుగా పదేండ్ల పండుగ వాతావరణం నెలకొందని,ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలో నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమ నేత సి.సత్యనారాయణ రెడ్డి తో కలిసి ఆమె ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు నిరంతరం సేవలందించాలన్నా, జీవితంలో సాధించాలన్నా శారీరక దారుఢ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.గత ఎన్నికల ప్రచార ఒత్తిడి వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు, నొప్పులు రావడంతో రెండు నెలల పాటు బెడ్‌రెస్ట్ తీసుకోవాల్సి వచ్చిందని,ఆ అనుభవంతోనే యువతలో ఆరోగ్యం,ఫిట్‌నెస్‌పై చైతన్యం తేవడానికి ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ను ప్రారంభించినట్లు తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గంలోని దాదాపు 54 గ్రామాల్లో యువతతో కలిసి మార్నింగ్ వాక్,రన్నింగ్ కార్యక్రమాలు చేపట్టామని,ఆ సంకల్పంతోనే నేడు విజయవంతంగా 5 కిలోమీటర్ల పరుగును పూర్తి చేశామన్నారు.పెద్దపల్లి జిల్లా ఏర్పడి నేటికి పదేండ్లు పూర్తయిన శుభవేళ జిల్లా సాధించిన ప్రగతిని గుర్తుచేస్తూ,ఈ పదేండ్ల కాలంలో మాతా-శిశు సంరక్షణ ఆసుపత్రి,సమీకృత కలెక్టరేట్,మినీ ట్యాంక్ బండ్,గ్రామాల్లో అంతర్గత రహదారులు,ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కాళేశ్వరం ప్రాజెక్టు లాంటి అద్భుతమైన మౌలిక వసతులు అభివృద్ధి చెందాయని,ధూళికట్ట బౌద్ధ నూతనవం,నబితం జలపాతం,రామగుండం,కాల్వ శ్రీరాంపూర్ వంటి ప్రకృతి రమణీయమైన పర్యాటక ప్రాంతాలు జిల్లా సొంతమని హర్షం వ్యక్తం చేశారు.స్థానిక యువతకు అత్యుత్తమ ప్రతిభ ఉందని,గతంలో నిర్వహించిన డేటా సైన్స్ శిక్షణ ద్వారా దాదాపు 120 మంది ప్రముఖ ఎంఎన్‌సీలలో లక్షల వార్షిక ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధించడమే ఇందుకు నిదర్శనమన్నారు.రాబోయే రోజుల్లో పెద్దపల్లిలో ఐటీ టవర్,టి-హబ్, మహిళల కోసం ప్రత్యేక ఉపాధి కల్పన పరిశ్రమలతో పాటు క్రీడాకారుల కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్,సుల్తానాబాద్ మినీ స్టేడియం ఆధునీకరణ వంటి సదుపాయాలు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకులు సి.సత్యనారాయణ రెడ్డి,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్,నాయకులు పొడాల సతీష్,అడ్వకేట్ శ్రీధర్,ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ప్రతినిధులు రాహుల్, హనీలతో పాటు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు,ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరించడమే నిజమైన నాయకత్వం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబర్ 11:

నాయకత్వం అనేది కేవలం హోదా లేదా అధికారం కాదని, అది ప్రజల పట్ల చూపే పూర్తి స్థాయి సామాజిక బాధ్యతని పలువురు సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిణామాల నేపథ్యంలో.. కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితం కాకుండా, భారత రాజ్యాంగ స్ఫూర్తిని నిజాయితీగా ఆచరణలో పెట్టే వారే అనలైన నాయకులని స్పష్టం చేస్తున్నారు.



కేవలం మాటలు కాదు.. ఆచరణే ముఖ్యం

చాలా మంది నాయకులు వేదికలపై భారత రాజ్యాంగం గురించి గొప్పగా ఉపన్యాసాలు ఇస్తున్నప్పటికీ, వారిలో ఎంతమంది రాజ్యాంగ విలువలను నిజంగా అవగాహన చేసుకున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను కంఠస్థం చేయడం లేదా పేపర్‌పై రాయడం మాత్రమే జ్ఞానం అనిపించుకోదని, ఆ జ్ఞానాన్ని ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపయోగించినప్పుడే నాయకత్వానికి నిజమైన పరీక్ష ఎదురవుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ప్రజాసేవే పరమావధిగా..

నిజమైన నాయకుడు మైకుల ముందు ప్రచారాలు చేసుకోవడం, ఫొటోలకు ఫోజులివ్వడం వంటి వాటికి దూరంగా ఉంటాడని సామాజిక కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు. అన్యాయం జరిగినప్పుడు బాధితుల పక్షాన నిలబడటం, పేదలకు అండగా ఉండటం, కుల, మత, ప్రాంతాల భేదం లేకుండా ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కులను గౌరవించడమే నిజమైన ప్రజాసేవ అని పేర్కొంటున్నారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు దేశానికి అందించిన రాజ్యాంగం.. ప్రతి ఒక్కరికీ సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయాన్ని ప్రసాదించిందని, ఆ ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత నేటి నాయకులపై ఎంతైనా ఉందన్నారు. కేవలం మాటల ప్రచారాన్ని చూసి కాకుండా, వారు చేసే పనులను బట్టి, ప్రజల పట్ల వారికున్న నిబద్ధతను బట్టి నాయకులను అంచనా వేయాలని సామాజిక శ్రేయోభిలాషులు ప్రజలకు పిలుపునిచ్చారు. పౌరులంతా తమ హక్కులను తెలుసుకొని, అన్యాయాన్ని ధైర్యంగా ప్రశ్నించినప్పుడే ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని స్పష్టం చేశారు.

రేపు రైతు వేదికల్లో సీఎం వీడియో కాన్ఫరెన్స్

రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి - జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజాకలం):

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం (అక్టోబర్ 12) ఉదయం 11.30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర రైతాంగాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కలిగిన అన్ని రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ప్రస్తుత పంటలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు, రాబోయే యాసంగి సీజన్‌లో పంటల సాగు ప్రణాళిక, ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులు, తీవ్ర కరువును ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్యమంత్రి రైతులకు మార్గనిర్దేశం చేయనున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలను కూడా సేకరించనున్నారు. జిల్లాలోని రైతులు తమకు సమీపంలోని వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కలిగిన రైతు వేదికలకు చేరుకుని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ కోరారు. రైతుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు ముందస్తు సమాచారం అందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.



వాసవిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

వెల్గటూర్ , అక్టోబర్ 11, ప్రజాకలం, ప్రతినిధి :

వెల్గటూర్ మండల కేంద్రంలో " ఓ వెలుగు వెలిగిన" వాసవి ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాగా వీరంత 18 సంవత్సరాల తర్వాత ఒకే వేదిక పై కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ బాల్య జ్ఞాపకాలను, పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. తాము ఈ స్థాయిలో ఉండటానికి కారణమైన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిప్పర్తి భూమయ్య, పురుషోత్తం, అండాలు, లచ్చయ్య, పూర్వవిద్యార్థులు అశోక్, సురేష్, నరేష్, కోటి, ప్రసాద్, నగేష్, సంతోష్, అవినాష్ ,రవి ,నాగరాజు, రాజేంద్రప్రసాద్, మహేష్, నవనీత రావు, అన్వేష, మౌనిక, సౌమ్య, సౌజన్య, సుజాత ,సంధ్య ,సరిత, సింధూర, తిరుమల పాల్గొన్నారు.



ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఓట్ల చోరీ నాటకం

-ఎన్నికల సంఘంపై ఎంపీ వంశీకృష్ణ నిరాధార ఆరోపణలు

-పెద్దపల్లికి ఎంపీ చేసిందేమీ లేదు..ఢిల్లీలో ఫోటోలకే పరిమితం

-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం

పెద్దపల్లి,అక్టోబర్11:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కేంద్ర ఎన్నికల సంఘంపై,చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేస్తున్న నిరాధార వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థలను తీవ్రంగా కించపరిచేలా ఉన్నాయని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో బీజేపీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో పల్లె సదానంద మాట్లాడుతూ



మహారాష్ట్ర,హర్యానా ఎన్నికల ఓటమి భయంతోనే కాంగ్రెస్ నేతలు ఈవీఎంలు,రాజ్యాంగ సంస్థలపై బురదజల్లుతున్నారని ధ్వజమెత్తారు.ఢిల్లీ వేదికగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతున్న 13 కోట్ల ఓట్ల చోరీ ఆరోపణలకు ఒక్క ఆధారమైనా చూపించగలరా అని సూటిగా ప్రశ్నించారు. పెద్దపల్లి ఎంపీగా గెలిచి 16 నెలలు గడిచినా నియోజకవర్గానికి నయాపైసా తీసుకురాలేదని,రామగుండం ఎరువుల కర్మాగారం,ఎన్టీపీసీ,రైల్వే లైన్ డబ్లింగ్,నేషనల్ హైవే 363 వంటి అభివృద్ధి పనులన్నీ మోదీ ప్రభుత్వ నిధులతోనే సాధ్యమయ్యాయని స్పష్టం చేస్తూ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.రాముడిని కల్పిత పాత్రగా కోర్టులో అఫిడవిట్ ఇచ్చిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాముడి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని,కాకా కుటుంబం పేరు చెప్పుకుని గెలిచిన వంశీకృష్ణ సింగరేణి కార్మికులకు ఇండ్ల పట్టాల హామీని ఎందుకు నెరవేర్చలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు.స్థానిక సమస్యలను గాలికొదిలేసి ఢిల్లీలో రాహుల్ గాంధీ మెప్పు,ఫోటోల కోసమే సమయం వెచ్చిస్తున్న ఎంపీ వెంటనే ఎన్నికల సంఘానికి,సీఈసీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని,లేనిపక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోర మనోహర్,పెండ్యాల కుమార్,సంపత్ చారి,కోల సుధాకర్,ముస్తాల సంతోష్,బండ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ ఆలయంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

అమ్మవారిని దర్శించుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి...

బెల్లంపల్లి, అక్టోబర్ 11, (ప్రజాకలం) ప్రతినిధి..

బెల్లంపల్లి పట్టణంలోని బంగారు మైసమ్మ ఆలయంలో దుర్గామాత



నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ , మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రత్నం సుకుమారి, బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్, మాజీ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గెల్లి రాజలింగు, నాయకులు తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారినీ కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు..

పాత గూడూర్ గ్రామంలో దుర్గామాత ఆగమనం

-నవరాత్రి ఉత్సవాలకు హాజరైన మద్దుల గోపాల్‌రెడ్డి

ఎండపల్లి, అక్టోబర్ 11 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రోజున దుర్గామాత విగ్రహాల ఆగమనం తో పండుగ సందడి నెలకొంది. దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల కు అమ్మవారి విగ్రహాలను తీసుకువచ్చి, భక్తిశ్రద్ధల తో కార్యక్రమాలు నిర్వ హించారు. పాతగూడూర్ గ్రామం లో శ్రీ నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలకు ఎండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షులు మద్దుల గోపాల్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొన్న ఆయనకు సమితి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రత్యేక పూజలు, నవరాత్రి వేడుకల నిర్వహణకు మండపాల వద్ద ఏర్పాట్లు చేశారు. దుర్గామాత ఆగమనం తో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, ఉత్సవాలను భక్తిశ్రద్ధల తో నిర్వహించేందుకు నిర్వాహ కులు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమం లో వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, ఉత్సవ మండ పాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



కేసీఆర్ దూరదృష్టితోనే చిన్న జిల్లాల ఏర్పాటు

-13న ఘనంగా జిల్లా ఆవిర్భావ దశాబ్ది ఉత్సవం -బీఆర్ఎస్ నేతలు

పెద్దపల్లి,అక్టోబర్11:
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు పాలన చేరువ కావాలనే సమున్నత లక్ష్యంతో కేసీఆర్ నూతన జిల్లాలను ఏర్పాటు చేసి దశాబ్ది కాలం పూర్తయిన సందర్భంగా ఈ నెల 13న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రకటించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీఎన్‌టీఎన్ మాజీ అధ్యక్షుడు,బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుమల్ల రాకేష్ కుమార్, పురపాలక సంఘం మాజీ అధ్యక్షురాలు డాక్టర్ దాసరి మమతారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రఘువీర్ సింగ్‌లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు ప్రజలు,రైతులు చిన్న పనికైనా తీవ్ర ఇబ్బందులు పడేవారని,ఆ కష్టాలను గమనించిన కేసీఆర్ చిన్న జిల్లాలను ఏర్పాటు చేయడమే కాకుండా పెద్దవల్లికి నమీకృత కలెక్టరేట్,మాతా శిశు



సంరక్షణ కేంద్రం,మెడికల్ కళాశాల, నాలుగు వైపులా రహదారుల వంటి మౌలిక వసతులు కల్పించి సమగ్రంగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరి మనోహర్ రెడ్డి సూచనలతో ఈనెల13న ఉదయం10 గంటలకు స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వెల్లడిం చారు.అనంతరం బతుకమ్మ సంబరాలు,కళారూపాల ప్రదర్శనలతో పాటు ఉద్యమకారులు,జేపీసీ నాయకులు, అమరులకు ఘనంగా నివాళులర్పించి సత్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్,జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని,పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అలాగే అక్టోబర్ 14న గోదావరిఖనిలో కేటీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న సింగరేణి గర్జన సభను కూడా పెద్దవల్లి జిల్లా ప్రజలు,కార్మికులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మరోవైపు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాస్తా ప్రజా పీడనగా మారిందని,ఎన్టీపీసీ పక్కనే ఉన్నా విద్యుత్ కోతలు,కాళేశ్వరం ప్రాజెక్ట్ సమీపంలో ఉన్నా సాగునీరందక రైతులు గోసపడుతున్నారని మండిపడ్డారు.గతంలో సీఎం పెద్దపల్లికి ఇచ్చిన ఔటర్ రింగ్ రోడ్డు,బస్ డిపో,ఇంటిగ్రేటెడ్ మార్కెట్,కళాశాల భవనాల హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ ప్రజలకు ఇచ్చిన హామీలను,అభివృద్ధిని గాలికొదిలేసి కేసీఆర్,కేటీఆర్ లపై వ్యక్తిగత విమర్శలు చేయడానికే ప్రాధాన్యమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత దూషణలు మాని ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు,అభివృద్ధిపై దృష్టి సారించాలని,లేకుంటే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరిం చారు.ఈ సమావేశంలో నాయకులు ఉప్పు రాజ్‌కుమార్,వంగల తిరుప తిరెడ్డి, నూనేటి సంపత్ యాదవ్,సందీప్ రావు, వెన్నం సుజాత రవీందర్,శైలేంద్ర రాములు, పెంచల శ్రీధర్,చంద్రశేఖర్, ఈశ్వర్ గౌడ్, జావిద్, శ్రీను,బిక్షపతి,సంపత్,వాసు, కిశోర్, శ్రీకాంత్,వీరేశం, సర్వేశ్, శివ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నాయక పోడ్ సేవా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

జిల్లా అధ్యక్షుడిగా మంగి నలిన్..

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొమ్మడి రాజేశ్



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజాకలం): జగిత్యాల జిల్లా నాయక పోడ్ సేవా సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం మెట్‌పల్లిలోని రామాలయం ఫంక్షన్ హాల్‌లో నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గాండ్ల రామచందర్ ఆధ్వర్యం లో జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల నూతన అధ్యక్షులు, కార్యవర్గాలను ఏకగ్రీవం గా ఎన్నుకు న్నా రు. జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షుడిగా మంగి నలిన్, ఉపాధ్యక్షు లుగా దివ్వి రాజు, గంప గంగారం, ఏదుల మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొమ్మడి రాజేశ్, కార్యదర్శిగా బట్టిపెల్లి రాజు, కోశాది, కారిగా మంగి శేషాద్రి ఎన్నికయ్యారు. సాంస్కృతిక కార్యదర్శి లుగా మాదాడి దీపక్, సంద్రుకు ధర్మేందర్, సంయుక్త కార్యదర్శులుగా గోపి హరీశ్, బట్టి పెల్లి గోపాల్‌తో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర కార్యని ర్వాహక అధ్యక్షుడు గాండ్ల రామచందర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నాయక పోడ్ సంఘం సభ్యులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సంఘ సభ్యుల మద్దతు, సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యేల సహకారంతో సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూ రయ్యేలా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గాండ్ల రామచందర్‌ను జిల్లా నాయకులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి కొమ్ము రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెట్టు పెద్ద భూమయ్య, మల్లేశ్, శేఖర్, రాజు, విట్టల్, భూమయ్య, గంగాధర్, వేణు, జిల్లా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూడ్చిన మృతదేహం వెలికితీత..

అక్కడే పోస్ట్ మార్టం



ధర్మారం, అక్టోబర్ 11 : (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రానికి చెందిన గంగాధర నడిపి లక్ష్మి వయస్సు (55) సంవత్సరాలు శనివారం రోజున తన ఇంట్లో తెల్ల వారు జామున అను మాన స్పద స్థితిలో మృతి చెందగా కుటుంబ సభ్యులు హడావిడిగా అంత్య క్రియలు చేశారు. అత్త చనిపోయిన విషయం కోడలు పుష్పలత కాలనీ వాసులతో చెప్పగా ఒకరిద్దరూ ఇంటికి వెళ్లి చూసేసరికి లక్ష్మి మెడకు చున్ని చుట్టి ఉన్నట్లు గుర్తించారు. దీనిపై కాలనీవాసులు పోలీసుల కు ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఎంబడి శ్రీకాంత్ మృతు రాలి ఇంటికి వెళ్లి విచారణ చేపట్టి ఉన్నత అధికారుల కు సమాచారం అందించారు. లక్ష్మి అను మానస్పద మృతి తో గ్రామం లో పలు రకాలుగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, స్థానిక ఎస్సై ఎంబడి శ్రీకాంత్ ఆధ్వర్యం లో ఆదివారం రోజున ధర్మారం మండల కేంద్రం లోని బోడ గుట్ట వెనకాల సర్వే నంబర్ 476 లో లక్ష్మి మృతదేహాన్ని పూడ్చిపెట్టిన స్థలానికి చేరుకున్న అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో పూడ్చిపెట్టిన మృతదేహాన్నివెలికి తీసి అక్కడికక్కడే అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్తీక్ సహాయం తో పోస్టుమార్టం నిర్వ హించారు. పూర్తిస్థాయి విచార చేపట్టిన అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తా మని సీఐ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. పోస్టుమార్టం వద్దకు లక్ష్మి కుమారుడు వెంకటేష్ ఇతర కుటుంబ సభ్యులు హాజరుకాగా కోడలు పుష్పలత అక్కడికి రాకపోవడం పై స్థానికులు బగ్గుమన్నారు. గత మూడు నెలలుగా తన తల్లి లక్ష్మి అనారోగ్యం తో ఇంటివద్దనే ఉంటుందని మృతురాలి కుమారుడు వెంకటేష్ అధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వగా అక్కడే ఉన్న స్థానికులు మాట్లాడుతూ లక్ష్మి శుక్రవారం కూడా ఉపాధి హామీ పనులకు హాజ రైందని మరుసటి రోజే శవంగా మారడం బాధాకరమని తోటి ఉపాధి హామీ కూలీలు తెలిపారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టి నిందితులపై చట్ట రిత్య చర్యలు చేపట్టాలని మహిళలు కోరారు. తదుపరి విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

బెల్లంపల్లి కాంగ్రెస్‌లో గ్రూపులకు తావులేదు,కాంగ్రెస్ పాలనలోనే నియోజవర్గం అభివృద్ధి: ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

బెల్లంపల్లి, అక్టోబర్ 11, (ప్రజాకలం) ప్రతినిధి..

బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సూరిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామినీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొని ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.వాటి పరిష్కారంతో పాటు పట్టణ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులను



వివరించారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీలో గ్రూపు విభేదాలకు తావులేదని, నాయకులంతా ఒకే కుటుంబంలా ఐక్యంగా పనిచేస్తూ ఎమ్మెల్యే నాయకత్వంలో పట్టణ అభివృద్ధికి,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.అలాగే, దసరా పండుగ అనంతరం కాంగ్రెస్ పార్టీ వివిధ కమిటీల ఏర్పాటు విషయంలో సూరిబాబు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులతో చర్చించి, పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న సీనియర్ నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరినట్లు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, సీనియర్ నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నాయకత్వంలో కలిసికట్టుగా పనిచేస్తూ బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములవుతామని సీనియర్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏండి అఫ్జల్, గెల్లి జయరాం, కారుకూరి రామచందర్, ముచ్చర్ల మల్లయ్య, మత్తమారి సూరిబాబు, మునుమందుల రమేష్, కటకం సతీష్, చిప్ప మనోహర్, తదితరులు పాల్గొన్నారు....

వెంకట సాయి నగర్ కా లనీలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడు కలు

కరీంనగర్ ప్రతినిధి అక్టోబర్ 11(ప్రజా కలం)

తెలంగాణ సంస్కృతి, సం ప్రదాయాలకు ప్రతీకగా నిలి చే బతుకమ్మ పండుగ వేడు కలు హైదరాబాద్‌లోని రా మంతాపూర్ వెంకట సాయి నగర్



కాలనీలో ఘనంగా నిర్వహించారు.వెంకట సా యి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో కమిటీ సభ్యులు, కాలనీ మహిళ లు ఉత్సాహంగా పాల్గొన్నా రు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ బద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు జరు పుకున్నారు.తెలంగాణ ఆడ పడుచుల ఆత్మీయతకు, ప్ర కృతి ఆరాధనకు ప్రతీకగా ని లిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో జరుపుకోవడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తె లిపారు. ఇలాంటి సాంస్కృ తిక కార్యక్రమాలు కాలనీ వాసుల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని పేర్కొ న్నారు.కాలనీ సంక్షేమం కో సం కృషి చేస్తూనే, తెలం గాణ సంస్కృతి, సంప్రదా యాలను భవిష్యత్ తరా లకు అందించేందుకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.



మృతుల కుటుంబాలకు జేఎస్ఆర్ అండ

-ఒక్కో కుటుంబానికి 20 వేల నిత్యావసర సరుకులు, 5 వేల నగదు అందజేత

-రాజారాంపల్లి గ్రామంలో 25 కుటుంబాలకు ఆర్థిక సహాయం

ఎండపల్లి, అక్టోబర్ 11 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని రాజారాం పల్లి గ్రామం లో కుటుంబ సభ్యులను కోల్పోయి విషాదం లో ఉన్న వారికి తనవంతు సహాయం అందిస్తూ రాజారాంపల్లి గ్రామానికి చెందిన జేఎస్ఆర్ (జక్కుల సమ్మయ్య--రాజేశ్వరి) కుటుంబం సేవా కార్య క్రమాన్ని కొనసాగిస్తోంది గ్రామం లో ఎవరైనా మృతి చెందినప్పుడు వారి కుటుంబాలకు నిత్యావసర సరుకుల తో పాటు నగదు అందిస్తూ శోకసముద్రం లో ఉన్న కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఒక్కో కుటుంబానికి సుమారు రూ.20 వేల విలువైన నిత్యావసర సరుకులు, రూ.5 వేల రూపాయల నగదు అందజేస్తోంది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో గత కొద్ది నెలల్లో సుమారు 25 మంది మృతి చెందగా, ఆయా కుటుంబా లకు జేఎస్ఆర్ తరఫున సహాయం అందించినట్లు సమాచారం. బియ్యం, పప్పులు, ఉప్పు, వంట నూనెలు తదితర నిత్యావసర వస్తువుల తో కూడిన ప్యాకేజీని అందించడం తో పాటు ఒక్కో కుటుంబానికి రూ.5 వేల నగదును అంద జేస్తున్నారు. కుటుంబం లో మరణం సంభవించిన సమయం లో నిత్యావసర వస్తువులు, నగదు అందించడం ద్వారా బాధిత కుటుంబాలకు తమవంతు సహకారం అందిస్తున్నారు. ఆర్థిక పురోగతి నుంచి సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేస్తున్న జక్కుల సమ్మయ్య రాజేశ్వరి కుటుంబం అనతి కాలం లో ఆర్థికంగా అభివృద్ధి సాధించిన అనంతరం స్వగ్రామ ప్రజలకు సహాయం చేయాల నే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతు న్నట్లు జె ఎస్ ఆర్ తెలిపారు. గ్రామం లో ఎవరైనా మృతి చెంది నప్పుడు వారి కుటుంబాల కు అండగా నిలవడం ద్వారా తనవంతు సహాయం అందించడం మృతుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు, నగదు అందించడం ఈ కార్యక్రమంలో ప్రధాన అంశంగా కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు నిత్యావసర వస్తువులతో పాటు నగదు అందించడం ద్వారా వారి రోజువారీ అవసరాలకు కొంతమేర సహకారం అందుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు సుమారు 25 కుటుంబాలకు సహాయం అందించినట్లు తెలిసింది. సహాయం పొందిన కుటుంబాలు జేఎస్ఆర్ కుటుంబానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజా కలం ప్రతినిధి అడిగిన ప్రశ్నకు జేఎస్ఆర్ స్పందిస్తూ, స్వగ్రామ ప్రజలకు కష్టకాలం లో తనవంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసా గిస్తున్నట్లు వివరించారు.రాజారాంపల్లి గ్రామంలో మృతి చెందిన వారి కుటుంబాలకు జేఎస్ఆర్ అందిస్తున్న నిత్యావసర సరుకులు, నగదు సహాయం ప్రస్తుతం ఈ సేవా కార్యక్రమం లో ప్రధానం గా నిలుస్తోంది. గ్రామం లో ఆర్థికంగా స్థిరపడిన వారు కూడా తమకు సాధ్యమైన మేరకు ఆపదలో ఉన్న కుటుంబాల కు సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు కోరారు.

సరస్వతిగూడ గేట్ వద్ద భారీ అగ్నిప్రమాదం!

అప్రమత్తమైన స్థానికులు..

గంటపాటు శ్రమించి మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది



తుక్కుగూడ, అక్టోబరు 11 (ప్రజాకలం):

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ--శ్రీశైలం జాతీయ రహదారిపై సరస్వతిగూడ గేట్ వద్ద శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రహదారి వక్కన ఖాళీ స్థలంలో పేరుకుపోయిన ప్లాస్టిక్, రబ్బరు వ్యర్థాలకు నిప్పంటుకోవడంతో మంటలు పెద్దఎత్తున ఎగిసిపడ్డాయి. దట్టమైన నల్లటి పొగలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అయితే, స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో పెను ప్రమాదం తప్పింది.

హుటాహుటిన చేరుకున్న ఫైర్ సిబ్బంది

వ్యర్థాలకు మంటలు అంటుకుని అవి వేగంగా వ్యాపిస్తుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే మహేశ్వరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. దీంతో ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సుమారు గంటపాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

చెత్త తొలగించాలని స్థానికుల విజ్ఞప్తి

రహదారుల పక్కన ఖాళీ స్థలాల్లో ప్లాస్టిక్, రబ్బరు వ్యర్థాలు పేరుకుపోవడం ప్రమాదాలకు కారణమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించడంతోపాటు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి అభివృద్ధి వరకు..

కేసీఆర్‌ది చెరగని ముద్ర!

సిద్దిపేట జిల్లా దశాబ్ది సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్: అక్టోబర్ 11 (ప్రజా కలం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు వరకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది చెరగని ముద్ర అని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా ప్రజలకు దశాబ్ది శుభాకాంక్షలు తెలియజేస్తూ గజ్వేల్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వంటేరు ప్రతాప్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

33 జిల్లాల ఏర్పాటు.. ప్రజలకు చేరువైన పాలన

ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు సుదూర ప్రాంతాల్లోని జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఒక్కో పని కోసం సుమారు 100 కిలోమీటర్ల దూరంలోని రంగారెడ్డి జిల్లాకు వెళ్లడంతోపాటు, ఇతర పనుల కోసం సంగారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లి ఇబ్బందులు పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం 33 జిల్లాలను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాల్లో నూతన కలెక్టరేట్లు, రెవెన్యూ డివిజన్లు,మండలాలు, గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు చేరువ చేసిందని పేర్కొన్నారు.సమీకృత జిల్లా కార్యాలయ సముదాయాల నిర్మాణంతో ప్రభుత్వ శాఖల సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.వైద్య విద్యకు ప్రాధాన్యమిస్తూ వైద్య కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రులు, బస్తీ దవాఖానాలను నిర్మించిందని తెలిపారు.

సాగునీటి ప్రాజెక్టులు.. రైతులకు భరోసా

వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ కాళేశ్వరం, కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ వంటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించే కార్యక్రమాన్ని అమలు చేశారని పేర్కొన్నారు.రైతే రాజు అనే లక్ష్యంతో రైతుబంధు,రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టడంతోపాటు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా, పంటలకు మద్దతు ధర కల్పించడం, ధాన్యం కొనుగోళ్లు చేపట్టడం వంటి చర్యలు తీసుకున్నారని వివరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు ఐటీ రంగ అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చారని అన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహాల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందించారని గుర్తుచేశారు.వృద్ధులు, దివ్యాంగులు,మహిళలు, చేనేత,గీత కార్మికులకు పింఛన్లు అందించడంతోపాటు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు.తెలంగాణలోని గ్రామాలు, పట్టణాల్లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,అమలు చేసిన సంక్షేమ పథకాల ఫలితాలు కనిపిస్తాయని వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై వంటేరు విమర్శలు

ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శలు గుప్పించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేలా రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలు,భూకబ్జాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ,రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి, మంత్రులు,ఎమ్మెల్యేలు,నాయకులు రాజకీయంగా, ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆశించిన స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి,రైతులు సహా అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కారుపై పోస్టర్లతో ముంపు బాధితుల వినూత్న నిరసన!

పెండింగ్ పరిహారాలు, పునరావాస సమస్యలను పరిష్కరించాలి

ముంపు బాధితుడు బండ్ల స్వామి ఆవేదన.. మద్దతు తెలిపిన యువకులు



గజ్వేల్: అక్టోబర్ 11 (ప్రజా కలం ప్రతినిధి):

మల్లన్నసాగర్ ముంపు బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు బండ్ల స్వామి వినూత్న నిరసనకు శ్రీకారం చుట్టారు. గజ్వేల్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద తన సొంత మోటార్ కారుకు ముంపు బాధితుల సమస్యలను వివరిస్తూ పోస్టర్లు అంటించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముంపు గ్రామాలకు చెందిన యువకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ముంపు బాధితుడు బండ్ల స్వామి మాట్లాడుతూ.. గత పాలనలో తమకు అన్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రజాపాలనలోనూ తమ సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన బాధితులకు రావాల్సిన పెండింగ్ పరిహారాలు, పునరావాస ప్యాకేజీలను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎంతో కాలం గడిచిపోయినా తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని, ప్రభుత్వ అధికారులు తమ గోడును పట్టించుకోవడం లేదని వాపోయారు.

నిర్వాసితుల కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

ముంపు బాధితుల పునరావాస కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బండ్ల స్వామి కోరారు. ప్రజల అంత్యక్రియల నిర్వహణకు అవసరమైన శ్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని, మహిళలకు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు కాలనీల్లో పాఠశాలలు, దేవాలయాలు నిర్మించాలని కోరారు. అలాగే తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పు వెలువడినప్పటికీ ప్రభుత్వం దాని అమలులో జాప్యం చేస్తోందని ఆరోపిస్తూ, తీర్పును వెంటనే అమలు చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు.

రాజకీయాలకతీతంగా ఐక్య పోరాటం

ముంపు బాధితుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని బండ్ల స్వామి పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వాసితులంతా ఏకమై తమ హక్కుల కోసం గళమెత్తాలని అన్నారు. ముంపు బాధితుల జేఏసీ ఆధ్వర్యంలో సంఘటితంగా పోరాటం చేస్తేనే అధికారులు స్పందించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

తన సొంత కారుపై సమస్యలను తెలియజేసే పోస్టర్లు అంటించి ప్రచారం చేపట్టడం ద్వారా నిర్వాసితుల ఇబ్బందులను ప్రజల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ వినూత్న నిరసనకు ముంపు గ్రామాల యువకులు మద్దతు తెలుపుతూ, భవిష్యత్తులో రాజకీయాలకు అతీతంగా జేఏసీగా ఏర్పడి బాధితుల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములవుతామని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ముంపు గ్రామాలకు చెందిన పలువురు యువకులు పాల్గొన్నారు.

భైంసాలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

నిర్మల్ అక్టోబర్ 11 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

భైంసా పట్టణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకోవడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



అర్ధరాత్రి ఇళ్లు కూల్చివేత దుర్మార్గం: బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి

అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న పేదలకు తీవ్ర నష్టం...

నష్టపరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కల్పించాలని డిమాండ్...

మల్హర్, అక్టోబర్ 11 ప్రజాకలం ప్రతినిధి...

తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శత్రాజ్‌పల్లిలో నిరుపేదల ఇళ్ల కూల్చివేత దుర్మార్గమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్లా నారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అర్ధరాత్రి సమయంలో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ఇంట్లోని సామగ్రిని బయటకు తీసుకునే అవకాశం కల్పించకుండా ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని ఆయన విమర్శించారు. పేదలు తమ రెక్కల కష్టంతో పాటు అప్పులు చేసి, బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల నుంచి రూ. 4.5 లక్షల వరకు ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల కూల్చివేతతో బాధిత కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని పేర్కొన్నారు.గతంలో భూపాలపల్లిలో ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు బాధితులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకున్నారని గుర్తుచేస్తూ, ఇక్కడి బాధితుల విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు.బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, అర్హులకు నష్టపరిహారంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చల్లా నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బండా శ్రీకాంత్‌తో పాటు పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, నిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గుమ్మడవెల్లి గ్రామంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్

కందుకూరు, అక్టోబర్ 11,(ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ తొలిరోజును గ్రామ మహిళలు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు.గ్రామంలోని కురుమ సంఘం, గౌడ సంఘం, గ్రంథాలయం ఆవరణలో, శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో వివిధ వాడల్లో పెద్ద సంఖ్యలో మహిళలు రంగురంగుల పూలతో



అందంగా బతుకమ్మలను త్రికోణాకారంలో పేర్చి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఒక్క మహిళ, చిన్నపిల్లల నుండి పెద్దల వరకు హిందూ సాంప్రదాయానికి అనుగుణంగా బతుకమ్మ చుట్టూ చేరి, సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ, కోలాటాలతో, డీజే పాటలతో ఎంతో ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. మహిళల కోలాహలం, పూల సోయగాలతో గ్రామమంతా కళకళలాడింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ మాట్లాడుతూ – మన తెలంగాణ హిందూ సాంప్రదాయాలను కాపాడుకోవాలని, గ్రామంలో జరిగే ఇలాంటి కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. వివిధ కార్యక్రమాలకు అందరి సహకారం ఉంటే అది రాబోవు భవిష్యత్తు తరాలకు పునాది అవుతుందని, గ్రామం సస్యశ్యామలమవుతుందని అన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

కావూరి ప్రజయ్ విల్లాస్ ఇమాంగూడ లో విద్యుత్ అంతరాయం

మహేశ్వరం ఏఈ చక్రపాణి మామిడిపల్లి ఏడిఈ శంకర్

మహేశ్వరం, అక్టోబర్ 11 (ప్రజా కలం):

ట్రాన్స్కో లైన్ల అత్యవసర మరమ్మత్తుల నేపథ్యంలో రేపు సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మహేశ్వరం ఏఈ చక్రపాణి మామిడిపల్లి ఏడిఈ శంకర్ తెలిపారు.12వ తేదీ సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు సుమారు 4 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది కావూరి హిల్స్ ప్రజయ్ విల్లాస్ ఇమాంగూడ (శ్రీశైలం హైవే రోడ్ పరిధి లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.పై ప్రాంతాల పరిధిలోని గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులందరూ ఈ విషయాన్ని గమనించి, అధికారులకు సహకరించాలని మామిడిపల్లి ఏడిఈ శంకర్ ఒక ప్రకటనలో కోరారు. మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి, నిర్ణీత సమయానికే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు.

తానూర్ పాలంలో 9 అడుగుల భారీ కొండచిలువ.. చాకచక్యంగా పట్టుకున్న స్నేక్ క్యాచర్!



తానూర్,అక్టోబర్ 12(ప్రజా కలం): మండల కేంద్రంలోని ఓ వ్యవసాయ పొలంలో భారీ కొండచిలువ కలకలం సృష్టించింది. సుమారు 20 కిలోల బరువు, 9 అడుగుల పొడవు ఉన్న ఈ పామును చూసి రైతులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న స్నేక్ క్యాచర్ శాహబాజ్ ఖాన్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, ఎంతో చాకచక్యంగా కొండచిలువను పట్టుకున్నారు. అనంతరం దానిని సమీప అడవిలో సురక్షితంగా వదిలిపెట్టడంతో రైతులు, స్థానికులు హమ్మయ్యా అంటూ ఊపిరి పీల్చుకున్నారు.

జాతీయ పారా క్రికెట్‌కు తానూర్ యువకుడు ఎంపిక



తానూర్, అక్టోబర్ 12(ప్రజా కలం): మండలంలోని ఝరీ–బి గ్రామానికి చెందిన రాథోడ్ ఉదయ్ కుమార్ జాతీయ పారా క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు,ఈ నెల 23 నుంచి విజయవాడలో జరగనున్న పారా నేషనల్స్ పోటీల్లో ఆయన తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు,మారుమూల గ్రామం నుంచి జాతీయ స్థాయికి ఎంపిక కావడంపై గ్రామస్తులు, నాయకులు ఆయనను అభినందించి, విజయం సాధించాలని ఆకాంక్షించారు.

తానూర్ సొసైటీలో డిఎపి ఎరువులు, శనగ విత్తనాలు సిద్ధం: సీఈఓ సాయరెడ్డి

తానూర్, అక్టోబర్ 12(ప్రజా కలం): మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో రైతుల కోసం డిఎపి ఎరువులతో పాటు శనగ విత్తనాల బ్యాగులు అందుబాటులో ఉన్నాయని సీఈఓ సాయరెడ్డి తెలిపారు,హంగిర్గ, హెడ్‌క్వార్టర్ తానూర్ సహకార సంఘం కార్యాలయంలో వీటిని సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు,విత్తనాలు, ఎరువులు కావాల్సిన తానూర్ మండల రైతులు వెంటనే తానూర్ సొసైటీ కార్యాలయాన్ని సంప్రదించి పొందవచ్చని పేర్కొన్నారు.

బడంగ్‌పేట్ డివిజన్‌లో ఘనంగా "క్రీడా స్పోర్ట్స్ క్లబ్" ప్రారంభోత్సవం

ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నరసింహారెడ్డి



మహేశ్వరం,
అక్టోబర్ 11, (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన"క్రీడా స్పోర్ట్స్ క్లబ్" ను రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.యువతకు క్రీడాభిమానులకు అత్యుత్తమ వసతులు కల్పిస్తూ రూపొందించిన ఈ క్లబ్‌లో ఉత్తమమైన టెన్నిస్ కోర్ట్, బ్యాడ్మింటన్ కోర్ట్ అధునాతన ఫిట్‌నెస్ సెంటర్ అందుబాటులోకి వచ్చాయి. ఈ ఆధునిక స్పోర్ట్స్ క్లబ్ ప్రారంభంతో బడంగ్‌పేట్, మీర్‌పేట్ పరిసర ప్రాంతాల యువతకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా పారిజాత నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ నేటి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ, శారీరక ఫిట్‌నెస్‌లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఆటలు మనిషికి శారీరక దేహదారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, క్రీడలు యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచుతాయని తెలిపారు. బడంగ్‌పేట్ ప్రాంతంలో ఇలాంటి ఆధునిక వసతులతో కూడిన స్పోర్ట్స్ క్లబ్ అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, మర్రి హనుమంత్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, రవి గౌడ్, బొల్లపల్లి కుమార్, సుర్ణగంటి విజయ్, సామ భాస్కర్ రెడ్డి, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీకాం పూర్వ విద్యార్థుల, గురువుల ఆత్మీయ సమ్మేళనం

21 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు.. మధుర జ్ఞాపకాల నెమరువేత



జనగామ,అక్టోబరు 11 (ప్రజా కలం ప్రతినిధి):

జనగామ ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో 2002--2005 విద్యా సంవత్సరంలో బీకాం జనరల్ డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, అప్పటి అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కళాశాల సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. సుమారు 21 ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన పూర్వ విద్యార్థులు, తమ గురువులను కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పరస్పరం యోగక్షేమాలను తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు డాక్టర్ సీతారాం, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ సుదర్శన్, ప్రొఫెసర్ విష్ణువర్ధన్, ప్రొఫెసర్ యాదగిరి, ప్రొఫెసర్ రామ్‌రెడ్డి, ప్రొఫెసర్ నరసింహులు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు, గురువులు కలిసి ఆత్మీయంగా గడిపే మధుర క్షణాలను కోట్ల రూపాయలు ఖర్చు చేసినా కొనలేమని పేర్కొన్నారు. విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడటం ఆనందంగా ఉందన్నారు. తమ అనుభవాలను, విలువలను తర్వాతి తరాలకు అందిస్తూ, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ప్రస్తుత విద్యావిధానంలో విద్యార్థులపై ఒత్తిడి తగ్గించి, ఆటపాటల ద్వారా ఆసక్తికరంగా విద్యను బోధించే పద్ధతులు అమల్లోకి వస్తున్నాయని అధ్యాపకులు తెలిపారు. ఆడుతూ పాడుతూ నేర్చుకుంటూ మంచి మార్కులు సాధించే అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. పరిస్థితులకు భయపడకుండా, వాటిని తమకు అనుకూలంగా మలుచుకోవాలని సూచించారు. పిల్లల్లోని ప్రతిభను గుర్తించి, వారి అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహిస్తూ భవిష్యత్తును తీర్చిదిద్దాలని పూర్వ విద్యార్థులకు హితవు పలికారు.

21 ఏళ్ల తర్వాత తమ సహచరులను, గురువులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. కళాశాల రోజుల్లోని స్నేహాలు, అనుభవాలను గుర్తుచేసుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పాత స్నేహాలను మరోసారి చిగురింపజేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మనోహర్, చారి, బాలరాజు, కుమార్, నరసింహారెడ్డి, అశోక్, దుర్గాప్రసాద్, అంజిరెడ్డి, భాస్కర్, స్వప్న, భాగ్య, రాధిక, ప్రశాంతి, జ్యోతి, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

జన్నాయిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో అమావాస్య వేడుకలు

వేకువజాము వరకు భజనలు, ప్రత్యేక పూజలు - పోటెత్తిన భక్తులు

జన్నాయిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి పేరుగుతున్న భక్తుల తాకిడి

మహేశ్వరం, అక్టోబర్ 11, (ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రావిర్యాల జన్నాయిగుట్ట ఛత్రగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సుమారు 1000 నుండి 1500 మంది భక్తుల సమక్షంలో ఆలయం భక్తజన సంద్రంగా మారింది.అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు, పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. తెల్లవార్లూ వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన భక్తులచే భజన కార్యక్రమాలు నిర్వహించడం విశేషంగా ఆకట్టుకుంది. భక్తుల భజనలు, కోలాహలంతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.అమావాస్య రోజున నరసింహ స్వామిని దర్శించుకుంటే శని బాధలు, గ్రహ దోషాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకే ప్రతి అమావాస్యకు ఈ ఆలయంలో ఇంతే విశేషంగా భక్తులు తరలివస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతి నెల అమావాస్య రోజు ఇదే విధంగా వేడుకలు ఘనంగా జరుగుతాయని పేర్కొన్నారు.

అన్నదాన దాతలు:

ఈ అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి జల్లెల సంతోష్ – నర్సింహ్మ, ఉప్పునూతుల కృష్ణవేణి – సురేందర్, గోసుల నాగరాణి – నవీన్, సప్పిడి లత – శ్రీనివాస్ గార్లు సహకరించారు. వారికి ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో సిహెచ్ శ్రీనివాసరావు , ఆలయ పురహితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





తుక్కుగూడలో కీ.శే బోధ రఘుమా రెడ్డి దశ దిన కర్మకు హాజరైన మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి

మహేశ్వరం, అక్టోబర్ 11, (ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోని తుక్కుగూడ డివిజన్ రావిర్యాలలో కీ.శే బోధ రఘుమా రెడ్డి దశ దిన కర్మ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి హాజరై, వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బోధ పాండురంగ రెడ్డి, కోలన్ తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

అల్మాస్‌గూడ విశాఖ నగర్ ఫేజ్-3 లో పర్యటించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మౌలిక సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారానికి హామీ

మహేశ్వరం, అక్టోబర్ 09 (ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్‌పేట్ సర్కిల్-16, నాదర్గుల్ డివిజన్-57 పరిధిలోని అల్మాస్‌గూడ విశాఖ నగర్ ఫేజ్ -- 3 కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఏఐసీసీ -- విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గురువారం కాలనీలో పర్యటించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమ కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత లభించలేదని, దాని ఫలితంగా నేటికీ తాము అనేక



సమస్యలను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రాఘవేందర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత పనులను త్వరితగతిన చేపట్టి తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు.దీనిపై స్పందించిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ – ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కాలనీ సమస్యలను జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విశాఖ నగర్ ఫేజ్ -- 3 కాలనీ సభ్యులు గోలి రంజిత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రూపా చారి, రమేష్ ముదిరాజ్, హనుమంత్, నరసింహా, సత్యం, రుక్మా రెడ్డి, అశోక్, మురళి, భరత్, సంతోష్, రాము తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి ప్రయాణికుల సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జాయింట్ యాక్షన్ కమిటీ వినతి.

పాలేరు అక్టోబర్ 11(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీడబ్ల్యూఎంఎఫ్ జిల్లా ఇన్‌చార్జి గుండా ఉపేందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు కూసుమంచి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత వారం రోజులుగా ప్రయాణికుల నుంచి సేకరించిన సంతకాలతో పాటు, ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఉదయం హైదరాబాద్ బస్సులు పునరుద్ధరించాలి

కూసుమంచి మండల కేంద్రం నుంచి ప్రతిరోజూ ఉదయం 4 గంటలకు, 4.30 గంటలకు నడిచే ఖమ్మం--హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు రద్దు కావడంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు వెళ్లే రోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. రద్దు చేసిన సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.

అన్ని సర్వీసులు కూసుమంచి మీదుగా నడపాలి

ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను 24 గంటల పాటు కూసుమంచి మండల కేంద్రం మీదుగా నడిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక బస్సుల పేరుతో కొన్ని సర్వీసులు బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాజధాని బస్సులకు కూసుమంచి బైపాస్ రోడ్డులో ఫ్లైఓవర్ సమీపంలో స్టాప్ సౌకర్యం కల్పించాలని కోరారు.

బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

కూసుమంచి మండల కేంద్రంలో బస్‌స్టాండ్ లేకపోవడంతో విద్యార్థులు, గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎండకు, వానకు నిలబడలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే ప్రయాణికుల కోసం బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని, అది సాధ్యపడని పక్షంలో తాత్కాలికంగా గ్రీన్‌నెట్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు.

పండుగల సమయంలో అదనపు ఛార్జీలు రద్దు చేయాలి,

పండుగల సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక బస్సుల పేరుతో 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయడం పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతోందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పండుగల సందర్భంగా ప్రయాణికులపై అదనపు భారం పడకుండా, ఆంధ్రప్రదేశ్ తరహాలో అదనపు ఛార్జీలు లేకుండా బస్సు సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండా కృష్ణవేణి మహిపాల్, వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, కొక్కిరేణి వెంకన్న, గంజి ఉదయ్‌కుమార్, పిట్టల వేణు, అడపా శివ, బద్దం వెంకటరెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బండ్లతో ఎమ్మెల్సీ అభ్యర్థి భేటీ!

గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 11 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహులు యాదవ్, నాయకులు కురుమన్న, మాస్టర్ షేక్షావలి, మైలగడ్డ చంద్రశేఖర్, దౌలన్న, మల్లికార్జున్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాలే సమాజానికి దిక్సూచి!

ఆలూరులో అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న బాసు హనుమంతు నాయుడు

గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 11 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండలం ఆలూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమ కమిటీ సభ్యులు ఆయనకు పూలబొకే అందించి, శాలువాతో సత్కరించారు. ఇదే కార్యక్రమంలో వితంతువులకు చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదులు వేశారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అటువంటి మహనీయుడి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, స్ఫూర్తితోనే కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు వంటి పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాలా త్రిపుర సుందరి దేవిగా శ్రీ వాసవి మాత!

మల్దకల్ వాసవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 11 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీ వాసవి మాతను బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆలయంలో చైతన్య ఆధ్వర్యంలో హోమం నిర్వహించగా, రవి, ప్రద్యుమ్న అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకార సేవలు నిర్వహించారు.



–తొలిరోజు పూజల్లో పాల్గొన్న దాతలు

శరన్నవరాత్రి ఉత్సవాల మొదటి రోజు నిర్వహించిన హోమం, పూజా కార్యక్రమాలకు మానసాని నాగరాజు అండ్ సన్స్ (మల్దకల్), బాదం శ్రీనివాసులు అండ్ సన్స్ (మల్దకల్), మానసాని ప్రదీప్ కుమార్ అండ్ సన్ (మల్దకల్), ముత్యాల లక్ష్మయ్య శెట్టి అండ్ సన్స్ (తాటికుంట), కందూరు అశోక్ (గద్వాల) పూజా దాతలుగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



గుడిసెలో బతుకు.. నిత్యం పాముల భయం!


పక్కా ఇల్లు మంజూరు చేయాలని సుజాత విజ్ఞప్తి



గద్వాల ప్రతినిధి, అక్టోబరు 11 (ప్రజాకలం):

గుడిసెలో నివాసం.. చుట్టూ పాముల సంచారం.. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయంతో కాలం వెళ్లదీస్తున్నామని సంగాల గ్రామానికి చెందిన కే. సుజాత ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి పక్కా ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు.

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం సంగాల గ్రామానికి చెందిన సుజాత, తన భర్త ఈరన్నతో కలిసి గుడిసెలో నివసిస్తున్నారు. సరైన నివాస వసతి లేక కుటుంబంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇంటి పరిసరాల్లో పాములు సంచరిస్తుండటంతో ఎప్పుడూ భయాందోళనతో జీవించాల్సి వస్తోందని వాపోయారు.





ఇప్పటికీ అందని ఇల్లు


ప్రభుత్వం నుంచి పక్కా ఇల్లు మంజూరవుతుందని ఆశించినప్పటికీ, ఇప్పటి వరకు తమకు ఇల్లు మంజూరు కాలేదని సుజాత పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ తమ కుటుంబానికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, సంగాల గ్రామంలో పక్కా ఇల్లు మంజూరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తమకు నివాస భద్రత కల్పించి ఆదుకోవాలని కోరారు.

అంబేద్కర్ ఆశయాలే సమసమాజ నిర్మాణానికి పునాది!

ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలి.. సరిత తిరుపతయ్య

ఆలూరులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ.. వితంతువులకు చీరల పంపిణీ





గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 11 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండలం ఆలూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆలూరు అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు సరిత తిరుపతయ్యను పూలబొకే అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలి

ఈ సందర్భంగా సరిత తిరుపతయ్య మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల ఫలితంగానే నేడు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

వితంతువులకు చీరల పంపిణీ

అనంతరం గ్రామంలోని వితంతువులకు చీరలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలంతా ఐక్యంగా ఉండి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. భావితరాలకు అంబేద్కర్ గొప్పతనాన్ని, ఆయన చేసిన సేవలను తెలియజేసేందుకు ప్రతి ఏటా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ఆలూరు గ్రామ సర్పంచ్ ఉల్లిగేపల్లి నరసింహులు, అరగిద్ద సర్పంచ్ బాలకృష్ణ నాయుడు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గట్టు గౌస్, జమ్మిచేడు ఆనంద్, మాచర్ల వెంకటస్వామి గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్. తిరుమలేశ్, తిమ్మోజీ, ఇమాన్యుల్, జోగులాంబ గద్వాల వార్డు మెంబర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.కె. రవి, లక్ష్మన్న, అయ్యప్ప, కాంగ్రెస్ కార్యకర్తలు, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల జిల్లా ఏర్పాటుకు పదేళ్లు..

కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేతల పాలాభిషేకం!

జిల్లా సాధనలో కేసీఆర్ కృషి మరువలేనిది: డి. శేఖర్ నాయుడు



గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 11 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం మల్దకల్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. టీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి డి. శేఖర్ నాయుడు ఆధ్వర్యంలో, గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా ఏర్పాటులో కేసీఆర్ కృషి కీలకం

ఈ సందర్భంగా డి. శేఖర్ నాయుడు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువకులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గద్వాలకు ప్రత్యేక జిల్లా గుర్తింపు లభించడం ఈ ప్రాంత ప్రజలకు ముఖ్యమైన పరిణామమని అన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జోగులాంబ గద్వాల జిల్లాను ఏర్పాటు చేయడం ద్వారా పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా అభివృద్ధికి సంబంధించిన ప్రగతిని సమీక్షించడంతో పాటు, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

రైతులు, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గద్వాల ప్రాంతంలో వైద్య కళాశాల ఏర్పాటు, రైతుబంధు, రైతుబీమా పథకాలు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలు అమలయ్యాయని శేఖర్ నాయుడు గుర్తుచేశారు. రైతులు, విద్యార్థులు, పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డి. శేఖర్ నాయుడు కోరారు. రైతులు, పేదలు, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని అన్నారు.

రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జార్జి, సీనియర్ నాయకులు సత్యన్న, తిరుమలేష్, వెంకట్ రాములు, మునిస్వామి, మధు, రమేష్, మద్దిలేటి, తిరుమల్, అగ్గి నడిపినతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com